W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-7-2025





## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కోరం

అశాడ మాస బోనాలు సంధర్భంగా మంత్రి పొన్నం ఇంట్లో విందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు.ఈ సం దర్భంగా తెలంగాణ రాష్టం ముఖ్యమంత్రి అనముల రేవంత్ రెడ్డి నీ ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసారు.



03

## రాజకీయాలు కలుషితమైపోయాయి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఈ రోజుల్లో రాజకీయాలు కలుషిత మయ్యాయి. వ్యవస్థలు బలహీనపడ్డాయి. విలువలు మరుగున పడుతున్నాయి. నిజాలను బయట పెట్టే బాధ్యత ఇప్పటికీ మీడియాదే అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం గా పేర్కొన్నారు. విలువల పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత . ఖమ్మం నగరంలో జరిగిన విలేకరుల సమావేశం రాజకీ యాల్లో విలువల అసలైన నిర్వచనాన్ని ప్రతిధ్వనించింది. మంత్రి తుమ్మల నాగేశ్వం ˘రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమకాలీన రాజకీయాల పతనాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వీర్యతను ఆవేదనతో వివరించారు.

# రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం

## వచ్చేది బీసీల రాజ్యమే... బీసీలు ఏకం కావాలి

భద్రాచలం బీసీల సమర శంఖారావం సభలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్టం రాకముందు రాష్టము వచ్చిన తర్వాతే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం జనాభా ప్రకారం రిజర్వేషన్ దక్కడం లేదని 60 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సింది చోట నేడు 18 మంది కూడా లేకపోవడం, అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీసీ శాసనసభ్యులు, ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యులు, ఒక్క బీసీమంత్రులు లేకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు.బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు, రాష్ట ప్రభుత్వం ఇటీవల 42 శాతం రిజర్వేషన్లు పెంచడాని స్వాగతిస్తున్నామన్నారు.



09

# జోడెడ్లలా అభివృద్ధి, సంక్షేమం

## రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి





**నేలకొండపల్లి, జూలై 13 మహా:** రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3.54. లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ సోమవారం సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలో ఆదివారం పర్యటించారు. మండలం లోని సుర్దేపల్లి నుంచి బోదులబండ వరకు తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. . కోనాయిగూడెం లో సీసీ రోడ్లు కు, మంగాపురంతండా లో బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు...గత పాలకులు పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల గా నడిపిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు చెప్పినా వాటిని అమలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. నాలుగు విడతలలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. అనాటి ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. కృష్ణా పరివాహాక ప్రాంతం లో మంచి వర్షాలు పడ్డాయన్నారు. కృష్ణా జలాలు కూడ త్వరలోనే వస్తాయని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి తాగునీరు అందేలా సీఎం ప్రకటించిన సంకల్పాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు తాగునీటి ప్రాజెక్టను వేగంగా అమలు చేస్తుందని అన్నారు. మండలం లో పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీఫ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అంజిని, రావెళ్ల కృష్ణారావు, బోయిన వేణు, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, యడవల్లి నాగరాజు, రాయపూడి నవీన్, పెంటమళ్ల పుల్లమ్మ, బొందయ్య, కొమ్మినేని పుష్పావతి, పాకనాటి కన్నారెడ్డి, కడియాల నరేష్. గరిడేపల్లి రామారావు, కొమ్మినేని విజయ్బాబు, కొచ్చేర్ల శ్రీనివాసరావు. %-%సూరపల్లి రామారావు , భూక్య సీతనాయక్, రాధాకృష్ణమూర్, గోబ్రియా , కోటేశ్వరరావు , చిన్న నాయక్ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**తిరుమలాయపాలెం,మహా:** తిరుమలాయపాలెం-చింతపల్లి సరిహద్దు లోని ఖమ్మం-వరంగల్ హైవేపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో యువకుడు బాణోత్ కుమార్ (24) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. చంద్రు తండాకు చెందిన కుమార్, ఫంక్షన్లకు వంటల పని చేస్తూ, సమయాన్ని సరిపడా ర్యాపిడో బైక్ రైడర్‌గా పని చేస్తుండేవాడు. శనివారం డ్యూటీ నిమిత్తం ఖమ్మం వచ్చిన కుమార్, ఆదివారం ఉదయం తన స్వగ్రామానికి తిరిగిపోతుండగా.. చింతపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో లారీ బైక్‌ను ఢీకొట్టింది. తలకు బలమైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. కుమార్‌కు భార్య అంజలి, ఒక సంవత్సరం పాప, ఆరునెలల బాబు ఉన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సీతారామ ప్రాజెక్టు ద్వారా కేసీఆర్ దూరదృష్టికి న్యాయం: హరీష్ రావు

**ఖమ్మం, మహా:** గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు చేరవేస్తూ సస్యశ్యామలంగా మార్చాలన్న సంకల్పంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకొచ్చిన సీతారామ ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు రైతులకు అందడాన్ని హర్షదాయకంగా భావిస్తున్నామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసిన సందర్భంలో ఆయన 'ఎక్స్' (మాజీ ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాజెక్టు మోటార్లు ఆన్ కావడంతో రైతులు నీరు పొందుతున్నారని, దీంతో కేసీఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. గోదావరి-కృష్ణా జలాల అనుసంధానంతో ఈ ప్రాజెక్టు ఎంత విలువైనదో ఇప్పుడు అందరికీ అర్థమవుతోందన్నారు. నదీ జలాల సమర్థ వినియోగానికి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలపై సీతారామ ప్రాజెక్టు ఓ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు. ఇకపోతే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లను కూడా తక్షణమే ప్రారంభించి సాగు నీటిని ఎదురుచూస్తున్న రైతులకు ఉపశమనం కలిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నేడు ఖమ్మం జిల్లాలో ఇద్దరు మంత్రులు భట్టి, పొంగులేటి పర్యటన





**కూసుమంచి, జులై 13, మహా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 11.30గంటలకు హైదరాబాదు నుంచి చింతకాని మండలానికి చేరుకొని అక్కడ మహిళా శక్తి సంబరాల కార్యక్రమాలు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. తిరిగి హైదరాబాద్ కు వెళ్ళనున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు, పార్టీ నాయకులు హాజరుకావాలని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కోరారు.

**నేడు తిరుమలాయపాలెంలో మంత్రి పొంగులేటి పర్యటన**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పీఏ రాఘవరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు మండలంలోని అజ్మీరతండా, జల్లెపల్లి, హైదరాసాయిపేట, సుబ్లేడు గ్రామాల్లో నూతనంగా మంజూరైన బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు.

# ఇల్లందులో తాత్కాలిక రోడ్డు పనులకు శ్రీకారం



**ఇల్లందు, మహా:** ఇల్లందు మండలంలోని మాణిక్యారం, బోయితండా గ్రామ పంచాయతీల పంట చెలకుల రహదారికి తాత్కాలిక మరమ్మత్తుల పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. శాశ్వత రహదారి నిర్మాణానికి నిధుల కోసం ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, కాంగ్రెస్ నాయకులు పడిగ సంతోష్, బానోత్ భాను ఛందర్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ లిఫ్ట్ ద్వారా సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట/ములకలపల్లి, జూలై 13:** అశ్వారావుపేట శాసన సభ్యుడు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంపుల ద్వారా దిగువ ప్రాంతాలైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనిస్తోంది. ప్రతి ఎకరం పండాలని, ప్రతి రైతు కుటుంబంలో ఆనందం పరచాలని సంకల్పంతోనే ఈ చర్యలు చేపట్టాం. వర్షాభావ పరిస్థితుల్లోనూ వ్యవసాయం నిలకడగా సాగేందుకు సాగునీటి అవసరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటిని విడుదల చేసింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
14-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రాజకీయాలు కలుషితమైపోయాయి

## నిజాయితీ నా ముఖంలో కనిపిస్తుంది... ఖమ్మాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా

## అర్థం లేని ప్రచారాలు కాదు వాస్తవాలే రాయండి... మీడియాకు తుమ్మల సలహా




**ఖమ్మం, మహా:** ఈ రోజుల్లో రాజకీయాలు కలుషితమయ్యాయి. వ్యవస్థలు బలహీనపడ్డాయి. విలువలు మరుగున పడుతున్నాయి. నిజాలను బయట పెట్టే బాధ్యత ఇప్పటికీ మీడియాదే అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంగా పేర్కొన్నారు. విలువల పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత . ఖమ్మం నగరంలో జరిగిన విలేకరుల సమావేశం రాజకీయాల్లో విలువల అసలైన నిర్వచనాన్ని ప్రతిధ్వనించింది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమకాలీన రాజకీయాల పతనాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వీర్యతను ఆవేదనతో వివరించారు. మీడియా పాత్రపై విశ్వాసాన్ని ప్రగటించిన తుమ్మల, "పక్షపాత వార్తలు కాకుండా ప్రజాస్వామిక దృక్పథంలో వాస్తవాలను రాయండి. కొన్ని పార్టీలు అర్థం లేని ప్రచారాలు చేస్తున్నాయి. వాటి వలలో మోసపోకుండా సమాజ ప్రయోజనాలను కాపాడే రీతిలో వార్తలు ప్రచురించాలి" అని అన్నారు. వాస్తవాన్ని చెప్పడమే తన ధర్మంగా పేర్కొంటూ, "నాటకీయంగా వ్యవహరించడం నాకు రాదు. నాపై నష్టం జరిగినా నేను మారను. నిజాయితీని ఒడిసిపట్టుకున్నాను," అని తేల్చి చెప్పారు. తాను మద్దతిస్తున్న అభివృద్ధిలో ఖమ్మం ప్రాధాన్యత పొందుతుందని స్పష్టం చేసిన మంత్రి, "తెలంగాణలో ఖమ్మం నంబర్ వన్ స్థానంలో ఉండాలి. ఆ దిశగా రాజమండ్రికి గంటలో చేరేలా ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. సెప్టెంబర్ నాటికి ప్రణాళికలు పూర్తవుతాయి," అని తెలిపారు. సాగర్ పరిధిలోని 30,000 ఎకరాల్లో సాగు పంటలకై గోదావరి నుంచి నీరు తేవడంలో తన కృషిని గుర్తు చేశారు. "ఇళ్ల స్థలాల విషయంలో నిబంధనల ప్రకారం, అర్హులకు మాత్రమే అందేలా ప్రాసెస్ కొనసాగుతోంది," అని తెలిపారు. ప్రభుత్వానికి ఎదురవుతున్న సవాళ్లను తలచుకుంటూ, "ఎన్ని ఇబ్బందులు ఉన్నా, వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తున్నాం. ప్రజలకై పథకాలు అందేలా అధికారులను జాగ్రత్తగా నడిపిస్తాను. మీడియాలో వచ్చే ప్రతీ వార్తపై నేను స్పందిస్తాను. సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తాను," అని ఆయన భరోసా ఇచ్చారు. తన స్వభావాన్ని గురించి మాట్లాడుతూ, "నా ముఖంలోనే నిజం కనిపిస్తుంది. భగవంతుడే నన్ను ఈ విధంగా సృష్టించాడు. సమాజం ముందు నేను ఉన్నది నిజాయితీతోనే," అని తుమ్మల అన్నారు. ఈ ప్రకటనలు ప్రజలలో కొత్త నమ్మకాన్ని నూరిపోసేలా ఉన్నాయి.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, జూలై 13 మహా :** పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పలు గ్రామాలలో పర్యటించి పలువురును పరామర్శించారు. ఆరెగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పలువురు కార్యకర్తలను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, షేక్ హుస్సేన్. శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, లింగం యలమంద, దాసరి ఉదయ్. మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం



**నేలకొండపల్లి, జూలై 13 మహా:** కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి హామీ అమలు చేస్తుందని అన్నారు. మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్ల గా బీసీ రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకరానున్నదని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన బీసీలకు అన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం ను స్వాగతిస్తూ చేపట్టనున్న సంబురాలలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ అందించాలని కోరారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి



**నేలకొండపల్లి, జులై 13 మహా:** క్రీడలలో యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. మండలం లోని మంగాపురంతండా లో మంత్రి శ్రీనివాసరెడ్డి క్రికెట్ కిట్ లను ఆదివారం క్రీడాకారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రీడాకారులను వెలికి తీసేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో క్రీడల నిర్వహణ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారిలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించి ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సీత్యానాయక్, గోబ్రియా, రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరరావు, భూక్యా చీనా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



**చింతకాని, జూలై13(మహా):** చింతకాని మండలం జగన్నాధపురం సమీపంలో తుమ్మలమ్మ వాగు వద్ద రోడ్డు ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఖమ్మానికి చెందిన సుగుణ అనే మహిళకు తీవ్ర తీవ్ర గాయాలయ్యాయి . సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న చింతకాని ఎస్సై నాగుల్ మీరా వారి సిబ్బందితో కలిసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

# పాఠ్యాంశాలలో యోగ విద్యను ప్రవేశపెట్టాలి



**ఖమ్మం సిటీ, మహా:** కేజీ టు పీజీ విద్య బోధనలు యోగవిద్యను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని తెలంగాణ యోగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి వెంకట్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆదివారం ఓ ప్రైవేట్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ యోగా సంఘం ద్వితీయ రాష్ట్ర మహాసభ లలో ఆయన ప్రసంగించారు. సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే యోగ ఎంతో ప్రాధాన్యత కూడిందని ఆయన వివరించారు. యోగమంత్రిత్వ శాఖ , యోగా కార్పోరేషన్ ఏర్పాటుచేసి యోగ సేవకులను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇవ్వాలని ఆయన సూచించారు . చట్టసభల్లో యోగా ప్రతినిధులను గ్రామస్థాయి నుంచి జిల్లా నియోజకవర్గ స్థాయిలో నియమించాలని ఆయన సూచించారు. ఈ అంశాలనే మహాసభలో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ద్వితీయ మహాసభలు సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో యోగా చార్య యోగ పరివార్ యోగా శిక్ష అవార్డులను యోగా గురువులకు అందజేశారు. యోగ సాధకులు యోగా ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేజీ టు పీజీ పాఠ్యాంశ సంచిక ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమాకుల సీతారాములు, పంజాల ఐలయ్య, వంజాకుల లక్ష్మీనారాయణ, యోగ మాస్టర్ వరలక్ష్మి సిహెచ్ కల్పన యోగ మాస్టర్ రమేష్ అశ్వక్ ఆర్యా, పిళె , హారిక లక్ష్మణ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# తపాలా ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




**మహా భద్రాచలం:** తపాలా శాఖ ఉద్యోగుల సంక్షేమ పథకాలకు సంబంధించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ ఇచ్చారు.ఆదివారం స్థానిక గుప్తా కన్వెన్షన్ హాలులో జరిగిన నేషనల్ అసోసియేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్ సి ఐదవ ద్వైవార్షిక మహాసభలలో ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ వీరభద్ర స్వామి మాట్లాడుతూ, తపాలా శాఖలో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా ఉద్యోగులు తమ ఆలోచన విధానాలు మార్చుకొని డిపార్ట్మెంట్ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ఏపీఈ గ్రూప్ సి ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి డి కిషన్ రావు, సెక్రటరీ జనరల్ వాసిరెడ్డి శివాజీ తదితరులు ప్రసంగిస్తూ డిపార్ట్మెంట్లో జరుగుతున్నటువంటి మార్పుల గురించి ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయాలు ఉంటే స్వాగతిస్తామని వ్యతిరేకంగా ఉంటే ట్రేడ్ యూనియన్ యాక్ట్ ప్రకారం కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలీల్, నాగేశ్వరావు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఉద్యమ పోరాటాల తీర్మానాల వేదికగా జిల్లా మహాసభలు



**మధిర, మహా:** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా భవిష్య ఉద్యమ పోరాటాల తీర్మానాలు వేదికగా సిపిఐ పార్టీ 23వ జిల్లా మహాసభలను ఈనెల 19 20తేదీలలో మధిరలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం మధిరలో మహాసభల ఏర్పాట్లపై స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలను చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిపిఐ పార్టీబడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నా మన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకగా అన్ని వర్గాల పక్షపాతిగా మారిందన్నారు. మధిరలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు 600 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజాసమస్యలు, పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హకులు,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చించనున్నట్టు తెలిపారు. సైద్ధాంతికంగా ప్రజల పక్షాన ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం ఎజెండాగా నిర్వహించే భవిష్యత్ పోరాటాల తీర్మానాలకు మహాసభ వేదిక కానుందన్నారు. మహాసభల విజయవంతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కరపత్రాలు పంచి,మహాసభల విజయవంతానికి ఆర్థిక సహాయ సహకారాలు తీసుకోవాలని, ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,ఎంఏ రహీం,తలారి రమేష్, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీచందర్ రెడ్డిను కలిసిన బోయిన వేణు

**నేలకొండపల్లి, జూలై 13 మహా:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది.ఖమ్మం జిల్లా పర్యటనకు హాజరైన జిల్లా ఇంచార్జ్ చల్లా వంశీచందర్ రెడ్డిను ఖమ్మంలో ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోయిన వేణు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జిగా నియామకమైన చల్ల వంశీచందర్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## 16న చంద్రన్న స్తూపం ఆవిష్కరణ



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్.రాయల చంద్రశేఖర్ అన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా జులై 16 2025న ఇల్లందులో స్తూప ఆవిష్కరణ వాల్ పోస్టర్లను టేకులపల్లిలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కార్యదర్శి. ధర్మపురి వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ. భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రజాపంతా పార్టీ లో పని చేస్తూ అంచెలుగా ఎదుగుతూ కేంద్ర కమిటీ నాయకులుగా ఎధిగారిని. వారి త్యాగం మరువలేనిదని వారి ఆశయ సాధన కోసం పనిచేయాలని. జులై 16 2025న ఇల్లందులో స్తూప ఆవిష్కరణ కు విప్లవ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కమిటీ నాయకులు. జరుపుల. సుందర్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు బి పంతులు. బి జగియ. ఏనుటి నాగయ్య. జి మదార్. బి లింగ. తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుక పాల్గొన్న సురేందర్ దంపతులు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో సామినేని సాయి కుమార్తె అన్నప్రాసన వేడుక కు కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ఉమా హాజరై చిన్నారి పాపకు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,పోశాలు, సంజయ్,బండ్ల రజినీ- శ్రీనివాస్, మధు రెడ్డి,రెడ్యానాయక్, వీరభద్రం,సర్దార్,సుభాష్ చంద్ర బోస్, శివాజీ,సుధీప్ పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక




**ఖమ్మం, మహా :** ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శి గా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు. ఆదివారం ఖమ్మం జెడ్పి కార్యాలయంలో టీయూ డబ్ల్యూ జె(ఐ జెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాం నారాయణ మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నూతన కమిటీని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బోనాలు సమర్పించిన తోట కుటుంబం



**ఖమ్మం సిటీ, మహా:** స్థానిక 47వ డివిజన్లో ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆషాడ బోనాలు ఆదివారం సమర్పించారు . డివిజన్ లొ ని ప్రజలు అందరూ కలిసి 48 డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు జరిపించి ఇంటి నుంచి బోనాలు ఎత్తుకొని డప్పు మేళాలతో, ఊరేగింపుగా వందలాది మందిరితో ఆ అమ్మవారీ కనకదుర్గమ్మ ఆలయంలో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ పండుగ సంబరాలను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షములు మాకు, కుటుంబ సమానులైన మా డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారి ఆశీస్సులతో మేము చల్లగా ఉండాలని కోరడం జరిగింది. అదేవిధంగా తెలంగాణలో ఉన్న ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా వారు కోరినారు. ఈ కార్యక్రమంలో47 డివిజన్ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, మాటేటి కిరణ్, మరియు తోట రమేష్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్ కుమార్, నిమ్మల నవీన్, ఆకుల సత్యం, మల్లెల నాగేశ్వరరావు, మట్టి కిరణ్, నడిగుప్పుల సత్యనారాయణ, నాగేశ్వరరావు, బింగి రవి, రాము, వీరేశం, మాస్ మహేష్, వీరేందర్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**మహా భద్రాచలం:** భద్రాచలం పుణ్యక్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయానికి ఆదివారం నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. 85 మంది సభ్యులు కల ఈ ఆలయానికి నూతన అధ్యక్షులుగా పచ్చిపులుసు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గా బండారు కృష్ణయ్య, కోశాధికారిగా చారుగుళ్ల వెంకట నాగభూషణం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలక వర్గం పేర్కొన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తమపై నమ్మకంతో రెండవసారి అవకాశం ఇచ్చినందుకు సుబ్బారావు, కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కోటి గోటి తలంబ్రాలకు వడ్ల పూజ



**మహా భద్రాచలం:** 2026 శ్రీరామనవమి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో వినియోగించే కోటి గోటి తలంబ్రాల తయారీకి జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీరామదాసు భక్త మండలి భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో వడ్ల పూజ నిర్వహించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఈ వడ్లను శ్రీ రామదాసు తిరుపతమ్మ-తిరుపతి దంపతులు వారి స్వంత క్షేత్రంలో పలుమార్లు పూజలు నిర్వహించి పండిస్తారు. ఇలా పండించిన వడ్లను భక్తుల సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిపించి సీతారాముల కల్యాణానికి వినియోగిస్తామని ఈ కార్యక్రమాన్ని 9 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని రామదాసు తిరుపతి తెలిపారు. శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి సన్నిధిలో పంటకు వినియోగించే విత్తనపు వడ్లకు ఆలయ పూజారులచే పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, టెంపుల్ ఇంచార్జ్ సాయిబాబా, శ్రీనివాసరెడ్డి, భక్త రామదాసు పదవతరం వారసుడు కంచర్ల శ్రీనివాసరావు, రామభక్తులు, పాల్గొన్నారు.

## పాలేరు యూటీ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎంపీపీ



**కూసుమంచి, మహా:** రాష్ట్ర పాలేరు గ్రామంలో సాగర్ కాలువ పై జరుగుతున్న ఈటీ నిర్మాణ పనులను పాలేరు నీటి సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ జూకురి గోపాల్ రావు, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం ఆదివారం పరిశీలించారు. ఎన్ఎస్పీ అధికారులతో మాట్లాడారు. కాలువ కింద పంటల సాగు ఆలస్యమవుతుందని, త్వరగా పనులను పూర్తి చేయాలని ఎన్ఎస్పీ అధికారులను కోరారు. త్వరగా పూర్తిచేసి రైతులకు సాగు నీళ్లు అందించడమే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యమని, అందుకు రైతుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు చేశారు.

## పంచకుండ చండీ-కుబేర-పాశుపత మహాయాగం

    

**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సర్వతోముఖ అభివృద్ధికి, ప్రజాస్వామ్య స్థిరత్వానికి, ధర్మ పరిరక్షణకు భగవంతుని ఆశీస్సులు పొందాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని తుల్జాభవన్ ధర్మశాలలో పంచకుండాత్మక చండీ, కుబేర, పాశుపత మహాయాగం ప్రారంభం కానుంది. ఈ మహాయాగం జూలై 14, సోమవారం నుండి జూలై 16, బుధవారం వరకు జరగనుంది. ఈ మహాయజ్ఞం తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో జరుగుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాలకు చెందిన సుమారు 6000 మంది ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అన్నవజ్జల ప్రసాద్ శర్మ, తిరునగరి వేంకటాద్రి స్వామి ఈ యాగం విశేషాలను వివరించారు.

# సిఎం దృష్టికి ఇళ్లస్థలాల సమస్య



**ఖమ్మం, మహా:** ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర మహాసభ జెడ్పీ సమావేశ మందిరంలో ఆదివారం నగర అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు భంగం కలింగించకుండా చేసే బాధ్యత జర్నలిస్టులకుందన్నారు. వాస్తవాలను ప్రజలకందించి వృత్తిని విలువను పెంపొందించుకోవాలన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులతో తనకెంతో అనుబంధం ఉందన్నారు. వారి సమస్యలు తెలుసనని, తప్పకుండా ఖమ్మం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి ఇప్పటికే కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా సిఎంను కలిసి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హెల్త్‌కార్డులు, అక్రిడేషన్లు, పెన్షన్లు తదితర సమస్యలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తామన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐజెయును అభినందించారు. ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకంలో జర్నలిస్టులను కూడా చేర్చాలని టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ కోరారు. నగర మహాసభలో ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు, ఖమ్మం ఇళ్లస్థలాల జీఓకు సంబంధం లేదన్నారు. హెల్త్‌కార్డులు పని చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే అక్రిడేషన్లు ఇవ్వాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను నియంత్రించాలని కోరారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, కోశాధికారి శివానంద, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, సీనియర్ జర్నలిస్టు నలజాల వెంకట్రావ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆలస్యం అప్పారావు, ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమతం శ్రీనివాస్, డెస్క్ జర్నలిస్టు అధ్యక్షులు కొమ్మినేని ప్రసాదరావు, సీనియర్ జర్నలిస్టులు భూపాల్, మహేందర్, మెహియుద్దీన్, నామా పురుషోత్తం, పసుపులేటి సత్యనారాయణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతం ఆలాపనతో మహాసభ ప్రారంభమైంది. సంతాప తీర్మానం కనకం సైదులు ప్రవేశపెట్టగా మహాసభ నివాళులర్పించింది. నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

### పలు సమస్యలపై మంత్రి తుమ్మలకు వినతి





మహాసభలో మంత్రి తుమ్మలకు జర్నలిస్టుల సమస్యలపై టియూడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు వినతి పత్రం అందచేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్లస్థలాల నిమిత్తం గత ప్రభుత్వం కేటాయించిన భూమిని స్తంభాద్రి జర్నలిస్ట్స్ హౌజింగ్ సొసైటీకి అప్పగించాలని వినతిపత్రంలో కోరారు. అలాగే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా పిఆర్ఓ లేదా లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు.

## ఖమ్మం నగర కమిటీ ఎన్నిక

టియూడబ్ల్యూజె(ఐజెయు) ఖమ్మం నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకుపల్లి శ్రీనివాసరావు(సూర్య), ప్రధాన కార్యదర్శిగా జనర్దనాచారి (నవభూమి), కోశాధికారిగా ఏలూరు వేణుగోపాల (న్యూస్‌బూమ్) ఎన్నికయ్యారు.

## ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

టియూడబ్ల్యూజె(ఐజెయు) అనుబంధమైన ఖమ్మం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నామా పురుషోత్తం(మనం), ప్రధాన కార్యదర్శిగా శీలం శ్రీనివాస్(నమస్తే తెలంగాణ), కోశాధికారిగా కళ్యాణ్ చక్రవర్తి(ముద్ర) ఎన్నికయ్యారు.

## ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీ ఎన్నిక

ఎలక్ట్రానిక్ మీడియా నగర కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండ్ల రాంబాబు(10 టివి), ప్రధాన కార్యదర్శిగా కారుమంచి శ్రీనివాస్(సాక్షి టివి), కోశాధికారి వందనపు ఉమేష్(స్టూడియో ఎన్) ఎన్నికయ్యారు.



# నీటి బొట్టుకీ రాజకీయ రంగు

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాజకీయాల్లో సాగునీటి ప్రాజెక్టులు మరోసారి వేడెక్కిన అంశంగా మారాయి. రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా భారీ స్థాయిలో చేపట్టిన ప్రాజెక్టులు ఇప్పుడు ప్రభుత్వాల మధ్య కిందటి దోషాలా, ఇప్పటి ఘనతలలా మారిపోయాయి. గోదావరి జలాల విడుదల, మోటార్ల ఆన్, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు అన్నీ ఇప్పుడు రాజకీయ పార్టీలు తమ సొంత విజయగాథలుగా చిత్రీకరించుకునే అంశాలయ్యాయి. గత ప్రభుత్వానికి ఉన్న ముందుచూపేనా? లేక ఇప్పటి ప్రభుత్వమే రైతులకు భద్రతగా నిలుస్తోందా? అనే చర్చలు ప్రజల మధ్య కాక, పార్టీల మధ్య తీవ్రమవుతున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ తన హయాంలో సీతారామ ప్రాజెక్టును నిర్మించి రైతులకు వరం కలిగించిందని చెబుతోంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి సమీకరణలు చెడిపోయాయని ఆరోపిస్తోంది. నిజానికి నీరు విడుదల అవుతుందా? లేక మాటల పర్వం ఆగముందే ఆ నీరు రాజకీయ వేడి అవుతుందా? అనే ప్రశ్నలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి. ఈ క్రమంలో సాగునీటి అంశంపై రాజకీయ విశ్లేషణ అవసరం అవుతోంది.



తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల చుట్టూ మళ్లీ రాజకీయ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. ముఖ్యంగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్టు నుంచి గోదావరి జలాల విడుదల నేపథ్యంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య నోరు పోటీ కొనసాగుతోంది. అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరులో మొదటి లిఫ్ట్ పాయింట్ నుండి సాగునీటి విడుదల కావడం రాష్ట్రంలోని రైతులకు ఊరట కలిగించినా... రాజకీయ పార్టీలకు మాత్రం ఇది ఓ "క్రెడిట్ వర్సెస్ డిజిట్" పోరాటంగా మారింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలపడం.. కేవలం అధికార పార్టీలో సహచరుల మధ్య సమన్వయం మాత్రమే కాదు. ఇది బీఆర్ఎస్‌పై వ్యూహాత్మకంగా రాజకీయ ఒత్తిడిని తేవాలనే ప్రయత్నమని విశ్లేషకుల అభిప్రాయం. ఒక దశలో సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడం వల్ల రైతులు తీవ్రంగా ఆందోళనకు లోనయ్యారు. అలాంటి సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించిందని క్లీన్ ఇమేజ్ సృష్టించుకోవాలని చూస్తోంది.

## ఇది మా కష్టమే అంటున్న బీఆర్ఎస్

**ఈ నీటి బొట్టు కూడా తమ పాలన ఫలితమేనంటూ మాజీ మంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ తరపున అభిమానం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు పెట్టిన బడ్జెట్లే, ఇప్పుడు నీటి విడుదలకు కారకమన్నా తర్కంతో.. బీఆర్ఎస్ తమ హక్కును పోగొట్టుకోవద్దనే భావనతో బలంగా డిజిటల్ వేదికలపై వాదనలను నిలబెట్టుకుంటోంది. ఇటీవలే కల్వకుర్తి ప్రాజెక్టు నీటి విడుదల వ్యవహారంలోనూ బీఆర్ఎస్ తామే కారణమంటూ పోస్టులు పెట్టింది. లక్షలాది రైతులు పంటలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించిన హరీష్ రావు... మేమే మోటార్లు ఆన్ చేస్తామన్నాం కాబట్టే స్పందించారు అంటూ భుజాలు చాచి మాట్లాడారు. ఈ పోస్టులే ఇప్పుడు కాంగ్రెస్‌ను కౌంటర్ చేయడంలో కీలక ఆయుధాలుగా మారాయి.**

## మాటల తూటాలు.. రైతు ప్రశ్నించాల్సిందే

**వాస్తవానికి రైతన్నలకు ఏ పార్టీ నీరు ఇచ్చింది అన్నది కాకుండా.. ఎప్పటికప్పుడు, అవసరానికి తగ్గట్టుగా నీటి సరఫరా జరుగుతోందా? లేక రాజకీయ ప్రచారాలకే నీటి ప్రసారం జరుగుతోందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకవైపు రాజకీయ నాయకులు ఎక్స్ పోస్ట్‌లు పెట్టుకుంటే.. మరోవైపు పత్తిపొలాల్లో, వరి నూర్పుల్లో రైతు వడదన్నీ తడుస్తున్నాడు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు ఇప్పుడు సాంకేతికత కన్నా రాజకీయ వ్యూహాల బాటలో నడుస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎవరెవరికి క్రెడిట్? ఎవరు పాపభాగీయులు? అన్నదానికన్నా.. ఈ జలాల వెనుక ఉన్న ప్రజల ఆశలే ముఖ్యమైనవి. నీటిని వాడుకుంటున్న రైతు నిట్టూర్చకుండా ఉండాలంటే.. మోటార్లు ఆన్ చేసిన వాళ్లు కాదు.. కాలువల్లో మళ్లించిన నీరు తడిపిన పంటలే నిజమైన విజయాలని గుర్తించాలి. అప్పుడే ఈ రాజకీయ నీరు ప్రజల పాలిట వరద కాదు.. వరప్రదం అవుతుంది.**

## జీళ్ళచెరువులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసిన విద్యుత్ స్తంభాలను గ్రామంలో విద్యుత్ శాఖాధికారులతో కలిసి నిర్మాణం చేశారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో విద్యుత్ శాఖ ఏడీఈ కోక్యా నాయక్ ఆధ్వర్యంలో జీళ్ళచెరువు గ్రామంలో 80కిపైగా విద్యుత్ పోల్స్ ను ఆయా వీదుల్లో నిర్మాణం చేశారు. లూజ్ పోల్స్, నివాస గృహాలకు సౌకర్యార్థం విద్యుత్ పోల్స్ ను నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉండకూడదనే మంచి ఆలోచనతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలను వేల కోట్ల రూపాయలను వ్యచ్చించి మంజూరు చేశారని, అందులో భాగంగానే జీళ్ళచెరువు గ్రామానికి నూతన పోల్స్ మంజూరు చేశారని తెలిపారు. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రాన్స్ ఫారర్లు, విద్యుత్ స్తంభాలను అత్యధికంగా ఏర్పాటు చేసుకున్నామని, ఆ క్రిడెట్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి దక్కుతుందన్నారు. జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ, ప్రజల తరుపునా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, లైన్ ఇన్ స్పెక్టర్ సురేష్, లైన్ మెన్ కమళాకర్, కాంగ్రెస్ నాయకులు తమ్మరబోయిన లక్ష్మయ్య, అయితగాని నాగేశ్వరరావు, కాసాని వెంకన్న, కొండా శ్రీనివాస్ రావు తదితరులు హాజరైయ్యారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందించేందుకు కృషి చేస్తా



**తిరుమలాయపాలెం,మహా:** రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు పురుగుమందులు ఎరువులను అందించేందుకు నూతనంగా శ్రీ రాజరాజేశ్వరి పురుగు మందుల దుకాణాన్ని ప్రారంభించామని భూక్య నరేష్ తెలిపారు. మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఖమ్మం కాకరవాయి ప్రధాన రహదారి లో రాజరాజేశ్వరి ఫెర్టిలైజర్ పెర్టిసైడ్స్ అ మరియు సీడ్స్ దుకాణం ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని, మారుమూల ప్రాంత రైతులకు ప్రభుత్వం ఆమోదించిన నాణ్యమైన పురుగుమందులను ఎరువులను విత్తనాలను అందించేందుకు కృషి చేస్తానని మారు 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నానని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిరప ప్రత్తి వరి పొలంలో కూరగాయలల్లో మెలకువలతో పాటు ఏ సమయంలో ఏ మందులు వాడితే సరైన దిగుబడి వస్తుందని తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ ప్రాంత రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి.రామయ్య, అనపర్తి.కొండలు, రమణబోన. బుచాలు, భుక్య. శ్రీను బచ్చోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరిగా దర్శనమిచ్చిన కోటమైసమ్మ తల్లి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆదివారం భక్తులకు శాకాంబరిగా దర్శనమిచ్చింది. ప్రతి ఏడాది ఆషాఢ మాసం మూడో ఆదివారం కోట మైసమ్మ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అలంకరించి పూజలు నిర్వహించడం ఆనవాయితీ. కోట మైసమ్మ తల్లిని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ ఆదివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాస శర్మ లో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శాకంబరి అవతారంలో ఉన్న అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పగడాల మోహన్ కృష్ణ, పర్స సాయి తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
14-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# ప్రజలందరి ఆమోద పాలనే కాంగ్రెస్ ధ్యేయం

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్... బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీ చేరికలు

**కారేపల్లి, మహా:** రాష్ట్రంలో ప్రజలందరి ఆమోదముతో కాంగ్రెస్ పాల సాగిస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు ఆదివారం కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా లో 45 కుటుంబాలు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. చేరిన వారికి ఎమ్మెల్యే, పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఏ నమ్మకం తో అయితే కాంగ్రెస్ ను గెలిపించారో, అదే నమ్మకం తో వారి ఆశలకు అనుగుణంగా,, అందరి అభివృద్ధికి ఇందిరమ్మ పాలన కొనసాగిసు _న్నామన్నారు. రాష్ట్రాన్ని కేసీఆర్ దివాలా తీయించారని వారు చేసిన అప్పులు చెల్లిస్తూ ప్రజల సంక్షేమానికి ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారిచంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, రామ్మూర్తి నాయక్, గుగులోత్ భీముడు, బానోత్ హిరాలాల్, మేదరి వీర ప్రతాప్ ఎండీ. యాకుబ్ అలీ, భగవాన్ దాస్, వాంకుడోత్ గాంధీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిసిలు సత్తా చాటాలి

**మహా భద్రాచలం:** బి సి ల ఐక్యత వలెనే 42 శాతం రిజర్వేషన్స్ సాధించామని బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భద్రాచలంలో ఆదివారం నిర్వహించిన బి సి ల సమర శంఖారావం సభకు ఆయన




ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బి సి లను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బి సి లకు 42 శాతం రిజర్వేషన్ చట్ట బద్దత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బి సి లు ఐకమత్యంగా ఉండి ఎన్నికలలో సత్తా చాటాలని పేర్కొన్నారు. రిజర్వేషన్ ద్వారా ఎన్నికలలో గెలుపొందిన వారు బి సి కులాల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర నాయకులతో పాటు వివిధ జిల్లాల నుండి బి సి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల సంబురాలు

**కారేపల్లి ,మహా:** తెలంగాణలో బోనాల పండుగ అంటే గ్రామాల్లో సందడే సందడి సాధారణంగా జూలై మరియు ఆగస్టులలో ఆది బుధ గురు వారాలలో ఉత్సవాలు నిర్వహిస్తారు. గ్రామాలలో వ్యాధులు మరియు విపత్తుల నుండి రక్షించినందుకు బోనాలు అమ్మవారికి సమర్పిస్తారు. ఆదివారం గుంపెళ్ళగూడెం, కారేపల్లి ఎక్స్ రోడ్ బోనాలు అమ్మవార్ల కు ఘనంగా సమర్పించారు. మహిళలు కొత్త మట్టి కుండలలో "బోనం" (పాలు మరియు బెల్లం తో వండిన బియ్యం) అనే ప్రత్యేక వంటకాన్ని తయారు చేసి, వాటిని వేప ఆకులు, పసుపు, సింధూరంతో అలంకరించి, దేవతకు నైవేద్యం పెట్టారు. ఉత్సాహభరితమైన ఊరేగింపులు, సాంప్రదాయ నృత్యాలు, డీజే పాటలతో దేవతకు ఆహారం, గాజులు మరియు చీరలను సమర్పించారు. బోనాలతో గ్రామ ప్రజలు ఒకచోట చేరి సామాజిక సామరస్యం ప్రతిబింబిస్తుంది.



## నెల నెల ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నేలకొండపల్లి, జులై 13 మహా:** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 31వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 122 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, ఎస్కే జమాల్, కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, ఏలూరి కోదండ రామారావు, షేక్ అబ్దుల్, సామల మల్లికార్జున్, ధీరావత్ నాగేశ్వరరావు, కొత్త శేఖర్, వల్లంచెట్ల భాస్కరరావు, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు జలాశయం నుండి రెండో జోన్‌కు నీటి విడుదల



**కూసుమంచి, మహా:** పాలేరు జలాశయం నుండి రెండో జోన్ కు నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆదివారం రాత్రి పాలేరు యూటీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇర్రిగేషన్ అధికారులతో పనుల పురోగతి, నీటి విడుదలకు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఇర్రిగేషన్ అధికారుల సూచనల మేరకు సోమవారం ఉదయం నుండి నీటి విడుదలకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మొదటగా 1200 నుండి 1300 వందల క్యూసెక్కుల మేర నీటి విడుదల చేయనున్నట్లు, క్రమ క్రమంగా నీటి విడుదల పెంపుదల చేయనున్నట్లు మంత్రి అన్నారు. పాలేరు జలాశయం లో నీటి నిల్వ, పైనుండి ఇన్ ఫ్లో ఎంతమేర అవుతుంది వివరాలను ఇర్రిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూటీ పనులు రాత్రింబవళ్లు చేపట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇర్రిగేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్ధుల సమ్మేళనం

**ఇల్లెందు ,మహా:** ఇల్లెందు పట్టణంలో 14 నెంబర్ బస్తీ మోహల నెంబర్ 16 స్కూల్ 7 వత రగతి క్లాస్ 43 సంవత్సరాల పూర్వ విద్యార్థులు ఖమ్మం లో ఆదివారం సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారందరూ కలుసుకొని యోగక్షేమాలు తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో మొదటిగా మా గురువులు విద్యార్థిని విద్యార్థులు చనిపోయిన వారికి సంతాపం తెలియజేసి మౌనం పాటించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని నిర్ణయించు కున్నారు.సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకున్న వారందరు ఆప్యాయంగా పలకరించుకొని యోగా క్షేమాలు పంచుకున్నారు.





## కొమరారంలో శాశ్వత వైద్యులను నియమించాలి

**ఇల్లెందు, మహా:** ఇల్లందు మండలం, కొమరారం గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొమరారం పరిసర ప్రాంత ఆదివాసీ, గిరిజన, హరిజన,బి సి మైనారిటీ ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి హాస్పిటల్ కానీ ఇక్కడ అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ బి ఎస్ పి నాయకులు పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు వెంటనే స్పందించి హాస్పిటల్ లో 24గంటలు వైద్యాధికారిని ఏర్పాటు చేయగలరు, హాస్పిటల్ లో జనరేటర్ సౌకర్యం కల్పించగలరు, హాస్పిటల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించగలరు, హాస్పిటల్ లో వాచ్ మాన్ ని ఏర్పాటు చేయగలరు, ఇది వర్షాకాలం సీజన్ కావడం వలన అంటువ్యాధులు ప్రభలకుండా సరిపడా మందులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సమయం కావున రైతులకు ఇబ్బంది కలుగకుండా విషసార్పాలసంభందించిన మందులు అందుబాటులో ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ (బి ఎస్ పి)ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి కాంపాటి నరేష్, కాంపాటి సుందర్ రావు, రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గనుల వృత్తి శిక్షణ కేంద్రం భవనన్ని ప్రారంభించిన జి.యం వి.కృష్ణయ్య

**ఇల్లెందు , మహా:** ఇల్లందు ఏరియాలోని యం.వి.టి.సి. కార్యాలయాన్ని 21 ఏరియా నుంచి 24 ఏరియా లోని పాత డిస్పెన్సరీ హాస్పిటల్ లోకి మార్చడం జరిగింది అని ఎంపీటీసీ మేనేజర్ పి.మహేశ్వర్ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య గనుల వృత్తి శిక్షణ కేంద్రం భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ 21 ఏరియాలోని యం.వి.టి.సి. కార్యాలయాన్ని 24 ఏరియాలోని పాత డిస్పెన్సరీ కార్యాలయము నూతన హంగులతో తయారు చేయించి యం.వి.టి.సి కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యాలయాన్ని ఉద్యోగులకు అతి సమీపంలో 24 ఏరియా లోనే ఉన్నది అని తెలియజేస్తూ ఉద్యోగులు తమ శిక్షణా తరగతులను ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకోవడానికి డిజిటల్ నూతన ఫర్నిచర్స్ యల్.ఇ.డి. టి.వి. కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

## ఈనెల 16న జరుగు రాయల వర్ధంతి సభను జయప్రదం చేయండి.

**ఇల్లెందు, మహా:** ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ రాయల చంద్రశేఖర్, పార్టీ జిల్లా నాయకులు గండి యాదన్న స్మారక స్తూపం ఇల్లందు జె కె బస్ స్టాప్ వద్ద, ఇల్లందు డివిజన్ కమిటీ నిర్మాణం, చేసిందనీ నాయకులు తెలిపారు. ఈనెల 16న స్తూప ఆవిష్కరణ ప్రదర్శన ఎల్లన్న భవనములో సభ జరుగుతుందన్నారు. దీనిని జయప్రదం చేయాలని ఆదివారం సింగరేణి, జె కె సివిల్, సబ్ జైలు బస్తీలో రాయల చంద్రశేఖర్ ప్రచార సభ జనరల్ బాడీలు జరిగాయి. ఈ జనరల్ బాడీలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకు బ్ షావలి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పార్టీ సీపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న పాల్గొని మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయా లకు ప్రభావితుడయ్యాడు నక్సల్బరి శ్రీకాకుళం పోరాటాల వెల్లువ కమ్యూనిస్టునే పద్యం కల కుటుంబం వారి అన్న రవన్న స్ఫూర్తితో పనిచేశాడు. ఇంటర్ చదువుతున్నప్పుడే పిడిఎస్యు లో పనిచేశాడు ఆ సమయంలో కళాశాల విద్యార్థి సంఘం జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.

## బోనం ఎత్తిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లెందు, మహా:** ఆషాఢ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో శివ సత్తుల పూనకాలు మేళా తాళాల మధ్య భక్తులతో కలిసి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అమ్మవారికి బోనం సమర్పించారు.ఆషాడ మాసం మూడవ ఆదివారం బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయం నందు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి అమ్మవారి ఆలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ కటకం పద్మావతి ఆహ్వానం మేరకు చెరువు కట్ట శ్రీ కాళీమాత అమ్మవారికి బోనమెత్తి శివసత్తులతో కలిసి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో, భక్తుల ఆనందోత్సవాల మధ్య అమ్మవారికి బోనాన్ని సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## నేటి నుండి ప్రత్యేక ఆదార్ క్యాంపు

**ఇల్లెందు, మహా:** జూలై 14,15,16 తేదీలలో మునిసిపల్ కార్యాలయం లో నిర్వహించే ప్రత్యేక ఆదార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలనీ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు.సబ్ డివిజన్ పరిధిలోని ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి,టేకులపల్లి మండలాల ప్రజలు ఆదార్ క్యాంపుకు వచ్చేటప్పుడు వర్జనల్ సర్టిఫికెట్స్ తప్పని సరిగా తెచ్చుకోవాలని సూచించారు. ఈ ఆదార్ క్యాంపులో 0.5 పిల్లల నమోదు,బయో మెట్రిక్ ఫోటో అప్డేట్, డేట్ అఫ్ బర్త్ మార్పు, సర్ నేమ్ మార్పు,అడ్రస్ చేంజ్ సదుపాయం కల్పించారని,ఇందుకు మీ సేవ బర్త్ సర్టిఫికెట్స్,ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డు, ఎస్ ఎస్ సి సర్టిఫికెట్,పెళ్లి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రెసిడెన్షియల్ సర్టిఫికెట్, ఓటర్ ఐడి కార్డ్, గెజిటెడ్ సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలని కోరారు.

## సీతారామ - పాలేరు అనుసంధానం పనులు తిరిగి ప్రారంభించకపోతే రైతు ఉద్యమం

**బోనకల్లు, మహా:** నాగార్జునసాగర్ ఎడమ కాలువ యూటీ నిర్మాణం ఆలస్యం కు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల బాధ్యత వహించాలని, సీతారామ పాలేరు అనుసంధానం పనులు తిరిగి ప్రారంభించక పోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు హెచ్చరించారు.ఆదివారం మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

గత సెప్టెంబర్ 1వ తేదీ పాలేరు రిజర్వాయర్ దిగువ భాగంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువ యూటి భారీ వరదల కు కూలిపోయిందన్నారు.తాత్కాలిక మరమత్తులతో సాగర్ ఆయకట్టుకు నీరు అందించారన్నారు. ఏప్రిల్ 15న నాగార్జునసాగర్ నుంచి సాగు నీరు సరఫరా నిలుపుదల చేసిన ప్రభుత్వం మే 15వ తేదీ వరకు కూలిన యూటీ నిర్మాణం కోసం టెండర్లు పిలవలేదన్నారు.దీని మూలంగా వ్యవసాయ సీజన్ లో సాగర్ నీటి సరఫరా ఆలస్యం అయ్యే అవకాశం ఉందని, ఇందుకు జిల్లాకు చెందిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భాధ్యత వహించాలన్నారు. సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లు ప్రారంభించి ఖమ్మం జిల్లాలో రెండు మండలాల్లో సాగుభూములుకి సాగునీరు అందించే ప్రయత్నం చేస్తున్నా రని తెలిపారు. కానీ అదే సమయంలో పాలేరుకి సీతారామ ప్రాజెక్టు అనుసంధానం పనులు తిరిగి వెంటనే ప్రారంభించక పోతే పాలేరు, ఖమ్మం ,మధిర నియోజకవర్గ రైతులను కదిలించి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. జిల్లా మంత్రులు మాటలో మానుకొని సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు.



# రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైంది

**మహా భద్రాచలం:** మెజార్టీగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు లాగా వాడుకుని, తరతరాలుగా బీసీలను రాజకీయంగా దగా చేస్తున్నారని, ఇక ఇది ఎంతో కాలం సాగదని బీసీలలో రోజురోజుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ వాదం బలపడిందని ఇక బీసీలంతా ఒక్కటై రాజకీయంగా యుద్ధం మొదలు పెట్టడటంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని శుభం గార్డెన్ లో జరిగిన బీసీల శంఖారావం సభకు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వెంకటరావు విశిష్ట అతిధులుగా పాల్గొన్నారు. ఈ సభకు బీసీ ఐక్యవేదిక భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు అధ్యక్షత వహించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం రాకముందు రాష్ట్రము వచ్చిన తర్వాతే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం జనాభా ప్రకారం రిజర్వేషన్ దక్కడం లేదని 60 మంది ఎమ్మెల్యేలు ఉండాల్సింది చోట నేడు 18 మంది కూడా లేకపోవడం, అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ఒక్క బీసీ శాసనసభ్యులు, ఒక్క బీసీ పార్లమెంట్ సభ్యులు, ఒక్క బీసీమంత్రులు లేకపోవడం చాలా సిగ్గుచేటని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా దక్కే వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు రాజకీయ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 42 శాతం రిజర్వేషన్లు పెంచడాని స్వాగతిస్తున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచితే కొన్ని రాజకీయ పార్టీలు కడుపుమంటతో వ్యతిరేకిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయస్తున్నారని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42% అమలు జరిగే వరకు తమ పోరాటం ఉంటుందని, బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా సంఘటితమై ఓటు బ్యాంకుగా ఏర్పడి ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో, మేమెంతో –మాకంతనే హక్కుతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 60 మంది బిసి ఎమ్మెల్యేలను, 9 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించుకొని బీసీల సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీల్లో ఉన్న బీసీలు జనరల్ స్థానాలలో కూడా పోటీ చేయాలని, జనరల్ స్థానంలో పోటీ చేసిన బీసీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత బీసీ సంఘాలు తీసుకుంటాయని ఆయన తెలిపారు భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ బీసీలకు తాను అండగా ఉంటానని రాజకీయ ఎదుగుదలకు సహకరిస్తానని ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంపులో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, ఏజెన్సీ ప్రాంతాలలో బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా మంత్రులు అధికారులతో మాట్లాడి న్యాయం చేయడానికి కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,విద్యార్థి సంఘం అధ్యక్షుడు తటికొండ విక్రమ్ గౌడ్, కనకల శ్యాం కురుమ, భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అంకినీడు ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ గౌడ్, కుడికేలా సమ్మయ్య, కార్యనిర్వాక అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు మీనాక్షి, బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, తంబళ్ల వెంకటేశ్వరరావు, తాళ్ల రవికుమార్, శాంతారావు, మల్లు బాబు యాదవ్, ఆలేటి నాగేశ్వర చారి, జీ వెంకటేశ్వర్లు, సరిత గౌడ్ పద్మప్రియ, రాధ దేవకి నాగమణితో పాటు వందలాది మంది బీసీ సంఘాల శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు కూసుమంచి మండలం.. ముగ్గురు మంత్రుల పర్యటన

**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలో ముగ్గురు మంత్రులు పర్యటించనున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు సోమవారం కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో పర్యటించనున్నారు. పాలేరు జలాశయం నుంచి రెండవ జోన్ కు(పాలేరు పెద్ద కాలువకు) వానాకాలం పంటల సాగు కోసం నీటినీ విడుదల చేయనున్నారు. ముందుగా పాలేరు యూటీ పనులను వారు పరిశీలించనున్నారు.



## రోడ్డుప్రమాదంలో భర్త మృతి భార్య పరిస్థితి విషమం

### బైక్ పైనుంచి పడిన వారి మీది నుంచి వెళ్లిన ట్రాక్టర్

**కారేపల్లి, మహా:** రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సంఘటన మండల పరిధిలోని భాగ్యనగర్ తండా సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన తాటిపాముల విష్ణువర్ధన్(30) హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగి గాచేస్తున్నాడు. రెండు నెలల క్రితం వివాహమైంది . ఇల్లందులో ఉండే తన భార్య సహనతో కలిసి బైక్ పై ఇల్లందు నుంచి ఖమ్మం వెళ్తున్నారు. భాగ్యనగర్ తండా సమీపంలో కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కింద పడ్డారు. వారి వెనకాలనే వస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు మొరంతోలే ట్రాక్టర్ ఇద్దరి మీద నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విష్ణువర్ధన్ చనిపోయాడు. బార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కారేపల్లి ఎస్సై గోపి కేసు నమోదుచేశారు. చేసి దర్యాప్తు చేస్తున్నారు.

